
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# కార్పొరేషన్ బడ్జెట్ ఆమోదం

**బడ్జెట్ సమావేశంలో మేయర్ పి. స్రవంతి జయవర్ధన్**



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 26 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ రూపొందించామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ తెలిపారు. నగరపాలక సంస్థ సర్వసభ్య వార్షిక బడ్జెట్ సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్. ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. మేయర్ స్రవంతి జయవర్ధన్ అధ్యక్షతన 202526 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాలు



ప్రారంభ నిల్వ రూ. 121,30,89,764 కోట్ల రూపాయలతో, జమలు రూ. 585,48,20,000 కోట్లతో కలిపి మొత్తం రూ. 706,79,09,764 కోట్లు జమలు గా ప్రతిపాదించి దానికి అనుగుణంగా రూ.695,95,46,000 కోట్ల రూపాయల ఖర్చులను అంచనా వేసి బడ్జెట్ ను ప్రవేశపెట్టి, సర్వసభ్యుల ఆమోదమును కౌన్సిల్ తీర్మానం నెం 437 ద్వారా ఆమోదించారు. నగర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు నూతన బడ్జెట్ ను కేటాయించామని మేయర్ తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నగర పాలక సంస్థ బడ్జెట్ కేటాయింపులు చేపట్టామని, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధిని చూపేందుకు ప్రణాళికాబద్ధంగా బడ్జెట్ ను రూపొందించి ఆమోదించామని మేయర్ ప్రకటించారు. విభాగాల వారీగా రూపొందించిన బడ్జెట్లో నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనులకు ప్రాధాన్యం కల్పిస్తూ కేటాయింపులు జరిపామని, అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని మేయర్ వెల్లడించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ తహసీన్, వివిధ డివిజనుల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ సూర్యతేజ, నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 48 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**- రైతుల ఖాతాలకు రూ. 108.9 కోట్లు నగదు జమ - జాయింట్ కలెక్టర్ కార్తీక్**



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 26, ప్రభాతవార్త** జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 48 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం 3 వేల 300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు 100.9 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు జేసి తెలిపారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే మద్దతు ధర లభించడంతో పాటు రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

# సముద్ర వనరులు వినియోగించుకోవాలి

**-ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**వెంకటాచలం, మార్చి 26, ప్రభాతవార్త:** సముద్ర వనరులు సముద్రవంతంగా వినియోగించుకుంటే భవిష్యత్తులో మంచి ప్రయోజనాలు చేకూరుతాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. విక్రమసింహపురి విశ్వవిద్యాలయంలో రెండు రోజులు జరిగిన మెరైన్ బయాలజీ ముగింపు కార్యక్రమానికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సముద్ర పరిశోధన, మత్స్య పరిశ్రమ అభివృద్ధి, బ్లూ ఎకానమీ విభాగాల్లో ఇలాంటి సదస్సుల ప్రాముఖ్యత గురించి వివరించారు. సముద్ర వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు పరిశోధనలు, సాంకేతికత, పారిశ్రామిక భాగస్వామ్యాలు కీలకమైనవి అని పేర్కొన్నారు. అనంతరం విసి, రిజిస్ట్రార్, విద్యార్థులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. విసి అల్లం శ్రీనివాసులు మాట్లాడుతూ బిఆర్ఐఎమ్ఎస్-2025 ద్వారా సముద్ర వ్యవస్థల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పరిశోధనలకు దారితీయడం, విద్యార్థులు, పరిశోధకులు, పరిశ్రమల మధ్య అనుసంధానం కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ సునిత, ప్రిన్సిపాల్ విజయ, సిహెచ్ వెంకటరాయుడు, హనుమాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల యోధుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, మార్చి 26, ప్రభాతవార్త** రాజకీయాల్లో ఎన్నో కష్టాలు పడి దివంగత ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీలోనే ఉంటూ సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధిని అధికార పక్షంలోనూ, ప్రతిపక్షంలోనూ ఎన్నో పోరాటాలు చేసిన సర్వేపల్లి ప్రధాత శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం అంటే ఆయనకు ఎనలేని ప్రేమ అని, నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. సంక్షేమ పథకాలకి దూరంగా ఉన్నా అమాయక గిరిజనులకు నియోజకవర్గంలో ప్రత్యేక డ్రైవ్ పెట్టి వారికి ఆధార్ కార్డు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఎక్కడికెళ్లినా ఆధార్ అనుసంధానం చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో గిరిజనులకు సంక్షేమ పథకాలు దక్కలేదన్నారు. చంద్రమోహన్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు సర్వేపల్లి అభివృద్ధిని పరుగులుపెట్టారన్నారు. సారాయి ఉద్యమంలో కూడా కీలక పాత్ర వహించారన్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను కార్యకర్తలు, గ్రామస్తులు మధ్య జరుపుకోవడం చాలా అభినందనీయన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మార్చి26, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 53.967టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి300, పెన్నా డెల్టాకు 330, కండలేరు వరద కాలువకు100 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.021 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# నీరు నిల్ మద్యం ఫుల్..

## ఇది గ్రామాలలో పరిస్థితి

**తోటపల్లిగూడూరు, మార్చి26, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలో ఏ గ్రామంలో చూసిన నీటి కొరత ఎక్కువగానే ఉంది. అయితే ఏ గ్రామంలో చూసినా మద్యం ఫుల్‌గా దొరికే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి నాయకులు గ్రామాలలో మద్యం దుకాణాలు లేకుండా చేస్తామని పలు రకాల హామీలు ఇచ్చారు. అయితే ఆ హామీలు నీటి బుడగలులాగా మారిపోయాయని స్థానికులు విమర్శిస్తున్నారు. రానున్నది ఎండాకాలం తోటపల్లిగూడూరు మండలంలో ఏ గ్రామం తీసుకున్న నీటి కొరత ఎక్కువగానే ఉంది. మద్యం మాత్రం గొందికొక బెల్టు షాపు లెక్కన మద్యం విపరీతంగా దొరుకుతుంది. ఇదేమని గ్రామాలలో మహిళలు బెల్టు దుకాణాలు జరిపే వారిని అడిగితే మాకు అధికార పార్టీ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయి. మీరు ఏమి చేస్తారు అని మహిళలను విమర్శించే వారిపై దురుసుగా మాట్లాడుతున్నారని మహిళలను విమర్శించే వారిపై దురుసుగా మాట్లాడుతున్నారని మహిళలు వాపోతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళలను అన్ని రంగాలలో ముందుండే విధంగా చూస్తారని మేము ఎన్నో ఆశలు పెట్టుకుని తెలుగుదేశంపార్టీ జనసేన పార్టీ బీజేపీ పార్టీలకు ఓట్లు వేసి గెలిపించాము అయినా వాళ్లందరూ ఇచ్చిన హామీలు ఏమయ్యాయో మాకు ఇప్పటికి అర్థం కావడం లేదని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో గ్రామాలలో ఉన్న మద్యం బెల్టు షాపులను పూర్తిగా నివారించి అన్ని విధాలుగా మహిళలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని మాకు భరోసా కల్పించారు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నప్పటికి మాకు ప్రధానమైన సమస్య మా గ్రామాలలో బెల్టు షాపులు గొంది గొందికి ఏర్పాటు చేసుకుని మహిళలమైన మా జీవితాలను మా బిడ్డల జీవితాలను సర్వనాశనం చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో అయితే గ్రామ గ్రామానికి పాటలు పెట్టి గ్రామానికి ఇంత మొత్తం మీరు చెల్లిస్తే బెల్టు షాపులు పెట్టుకోవచ్చని ఆ గ్రామంలో ఉన్న పెద్దలు చెబుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఉదాహరణకు తోటపల్లిగూడూరు మండలంలో కోడూరు పంచాయతీలో గ్రామ పాటలు పెట్టి మా గ్రామానికి లక్ష రూపాయలు డబ్బులు ఇస్తే ఎవరైనా బెల్టు షాపులు పెట్టుకోవచ్చని చెబుతున్నారని ఆ గ్రామంలో మహిళలు విమర్శిస్తున్నారు. గ్రామాలలో ఉన్న పెద్దలు బెల్టు షాపులు నడిపించేందుకు పెద్ద మొత్తాలలో డబ్బులు తీసుకుని మద్యం బెల్టు షాపులు నడిపించేందుకు దోహదపడుతున్నారు. అయితే ఆ మద్యం బెల్టు షాపుల వల్ల కుటుంబాలు సర్వనాశనం అయిపోయి మేము మా బిడ్డలు వీధుల పాలు అవుతున్నాయని మహిళలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తోటపల్లిగూడూరు మండలంలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో పేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన పేద కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయి. తోటపల్లిగూడూరు మండలం లో నూటికి 80 శాతం ప్రతినిత్యం కూలి పని చేసుకుని జీవించే వాళ్లే ఎక్కువగా ఉన్నారు. మా భర్తలు కూలి పనికి వెళ్లి డబ్బులు తెస్తేనే మా కుటుంబం గడుస్తుంది అయినా వచ్చిన కూలీ డబ్బులతో మా గ్రామాలలో ఉన్న మద్యం




దుకాణాలలో మద్యం సేవించి మాకు కనీస అవసరాలు కూడా తీర్చుకుంటూ మా హర్తలు మమ్ములను హింసలకు గురి చేస్తున్నారని మహిళలు ఆవేశంతో మాట్లాడుతున్నారు. గ్రామాలలో ఇన్ని మద్యం షాపులు నిర్వహించి ఉన్నారు. కనీసం మద్యం దుకాణాలకు సంబంధించిన అధికారులు కానీ పోలీసులు కానీ ఏ మాత్రం గ్రామాలలో ఉన్న మద్యం దుకాణాలను తొలగించేందుకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో మాకు అర్థం కావడం లేదని మహిళలు ఎక్సైజ్ అధికారులను పోలీసు అధికారులను ప్రశ్నిస్తున్నారు. మా గ్రామాలలో ఉన్న మద్యం బెల్టు షాపులలో మద్యం సేవించి ఇంటికి వచ్చి మమ్ములను మా పిల్లలను హింసకు గురి చేస్తున్న మా భర్తలను వదిలి పుట్టింటికి వెళ్లాల్సిన పరిస్థితి మాకు దాపురించిందని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు కానీ పోలీసు అధికారులు కానీ మా గ్రామాలలో ఉన్న మద్యం బెల్టు షాపులపై దృష్టి సారించకపోవడం చాలా బాధ కలిగిస్తుందని మహిళలు బాధ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు పోలీసు అధికారులు మా గ్రామాలపై దృష్టి సారించి మద్యం దుకాణాలను తొలగించి మా కుటుంబాలను నిలబెట్టాలని మహిళలు కోరుకుంటున్నారు.

# దేశంలో ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 57 శాతం

**నెల్లూరు రూరల్, మార్చి 26, ప్రభాతవార్త** దేశంలో ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 5560 శాతం ఉందన్నది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు లోక్‌సభలో బుధవారం ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతులపై పలు ప్రశ్నలు వేశారు. భారతదేశం ఏఏ దేశాల నుంచి నూనెలను దిగుమతి చేసుకుంటుందో తెలియజేయాలని కోరారు. నూనెల వినియోగాన్ని తెలుసుకునేందుకు కేంద్రం ఏదైనా సర్వే ప్రారంభించిందా అని ప్రశ్నించారు. ఎడిబుల్ ఆయిల్ వినియోగాన్ని తెలుసుకోవడానికి ప్రభుత్వం ఒక సర్వేను రూ.10100 కోట్లతో చేపట్టిందన్నది వాస్తవమేనా అని వివరాలు కోరారు. దేశంలో ఎడిబుల్ ఆయిల్ దిగుమతులను తగ్గించి ఉత్పత్తిని 2022-23లో 39 మిలియన్ టన్నుల నుంచి 2030- 31 నాటికి 70 మిలియన్ టన్నులకు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బంభానియా లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశంలో ఉత్పత్తి అయ్యే నూనెలు దేశీయ అవసరాలను అందుకోలేకపోతున్నందున 57 ఆహార నూనెలను వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. దిగుమతి చేసుకున్న మొత్తం నూనెల్లో పామాయిల్ (ముడి + శుద్ధిచేయబడింది) దాదాపు 57 ఉందన్నారు. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా దేశాల నుంచి నూనెలను దిగుమతి చేసుకుంటున్నామన్నారు. 20 సోయాబీన్ నూనెను అర్జెంటీనా, బ్రెజిల్ నుంచి దిగుమతి చేసుకుంటుండగా 22 సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్రధానంగా ఉక్రెయిన్, రష్యా నుంచి దిగుమతి అవుతుందని కేంద్ర మంత్రి వివరించారు. ఇక వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ మై.జిఓవి.ఇన్ ద్వారా ఆహార నూనె వినియోగంపై ఆన్లైన్ సర్వేను ప్రారంభించిందని, ఈ సర్వే కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని చెప్పారు. దేశవ్యాప్తంగా నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి, ఎడిబుల్ ఆయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు 2024 - 25 నుంచి 2030 -31 మధ్య జాతీయ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ సీడ్స్ మిషన్‌ను అమలుచేసేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఇందుకోసం 10103.38 కోట్లు కేటాయించినట్లు వివరించారు. జాతీయ ఎడిబుల్ ఆయిల్ మిషన్ కింద ప్రధానంగా ఆవాలు, వేరుశనగ, సోయాబీన్, పొద్దుతిరుగుడు, నువ్వుల వంటి కీలకమైన నూనెగింజల పంటల ఉత్పత్తిని మెరుగుపరచడం జరుగుతుందన్నారు. అలాగే పత్తి గింజలు, వరి ఊక, మొక్కజొన్న నూనె మరియు ట్రీ బోర్న్ ఆయిల్స్ వంటి ద్వితీయ వనరుల నుంచి సేకరణ, వెలికితీత సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇక ప్రాథమిక నూనెగింజల ఉత్పత్తిని 39 మిలియన్ టన్నుల నుంచి 2030 - 31 నాటికి 69.7 మిలియన్ టన్నులకు పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దాంతోపాటు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించి ఆహార నూనెల్లో దేశాన్ని ఆత్మనిర్భరంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ ఆయిల్ పామ్‌ను కూడా ప్రారంభించిందన్నారు. ఈ మిషన్ కింద 2021 - 22 నుంచి 2025 - 26 మధ్య 6.5 లక్షల హెక్టార్ల అదనపు విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు వస్తుందన్నారు. ఇందులో ఈశాన్య రాష్ట్రాల్లో 3.28 లక్షల హెక్టార్లు, మిగతా ప్రాంతాల్లో 3.22 లక్షల హెక్టార్ల సాగు పెరుగుదల వస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో నూనెగింజల రైతులకు మద్దతుగా, ముడి సోయాబీన్ ఆయిల్, ముడి పామ్ ఆయిల్, ముడి సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక కస్టమ్ డ్యూటీని 0



నుంచి 20 కి పెంచినట్లు కేంద్రమంత్రి వివరించారు. తద్వారా ముడి నూనెలపై సుంకం 27.5 కి పెరిగిందన్నారు. అదనంగా, రిఫైన్డ్ పామ్ ఆయిల్, రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్, రిఫైన్డ్ సోయాబీన్ ఆయిల్స్ పై ప్రాథమిక కస్టమ్ డ్యూటీని 12.5 నుంచి 32.5కు పెంచామన్నారు. తద్వారా రిఫైన్డ్ ఆయిల్స్ పై సుంకం 35.75 గా ఉందన్నారు. దేశీయ నూనె గింజల రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ సర్దుబాట్లు జరిగాయని వివరించారు.

# వక్ఫ్‌పాలనలో నూతన అధ్యయానికి నాంది

**- పారదర్శకతతో ముందుకు సాగుతున్న వక్ఫ్‌బోర్డు**
**- ఆస్తుల కోసం ప్రత్యేక లీగల్‌టీం ఏర్పాటు**
**- రాష్ట్ర వ్యాప్తంగా 162 పెండింగ్ కేసులను పరిష్కరించాం**
**- 386 మందికి నోటీసులు అందజేశాం**
**- 38.70 ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు**

**నెల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా అబ్దుల్ అజీజ్ బాధ్యతలు స్వీకరించి వంద రోజులు పూర్తయింది. వంద రోజుల పాలనపై ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ బుక్లెట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వక్ఫ్‌ఆస్తుల పరిరక్షణ కోసం ప్రత్యేక లీగల్ టీం ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 162 పెండింగ్ కేసులను పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కేసుల్లో జాప్యం జరగటంతో సీనియర్ న్యాయవాదులను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూల్‌లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన 224.15 ఎకరాల రోజా దర్గాకు సంబంధించిన భూమి యొక్క అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, అందులో ఇప్పటికే 38.70 ఎకరాల భూమి యొక్క అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేశామని తెలిపారు. ఎలాంటి రాజీ లేకుండా పారదర్శకంగా నోటీసులు జారీ వ్యవస్థ అమలు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమణ దారులు అద్దెదారులు బాకీ దారులకు 266.22 ఎకరాలకు గాను 386 మందికి సకాలంలో నోటీసులు అందజేశామని తెలిపారు. వీలైనంత త్వరగా వాటిని స్వాధీనం చేసుకునే దిశగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షణ కోసం క్లస్టర్ల వారీగా ప్రత్యేక నిఘా బృందం ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో లేని విధంగా వక్ఫ్‌బోర్డు ఉద్యోగుల సహాయనిధి ఏర్పాటు చేశామని, ఆర్థిక లావాదేవీల పారదర్శకతను పెంచామని, గతంలో లేని విధంగా క్లౌడ్ బేస్ ర్యాలీ అకౌంటింగ్ స్టాఫ్ట్‌వేర్‌ను అమలుపరిచామని, సిబ్బందికి ఫైనాన్స్, అకౌంటెఇంగ్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. గతంలో లేని విధంగా డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ప్రారంభించామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో చెల్లింపుల కోసం పీఓఎస్ యంత్రాలు ఏర్పాటు చేశామని డబ్బు ఆదాయం పెంచే మార్గంలో ఒక ఆస్తులలీజు మొత్తాలను శాస్త్రీయంగా నిర్ణయించి వసూళ్లకు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ భేటీ అయి ఇరు రాష్ట్రాల మధ్య సమన్వయం తీసుకొచ్చామని, ఏపీ వక్ఫ్‌బోర్డుకు రావాల్సిన పెండింగ్ నగదు చెల్లింపులపై పరస్పర అంగీకారానికి వచ్చామని తెలంగాణ వక్ఫ్‌బోర్డు ఆఫీసులోని ఏపీ వక్ఫ్‌బోర్డు రికార్డుల తరలింపు కోసం సంయుక్త కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. కర్నూలులోని దర్గా హజరత్ షేక్షావలి షా వలి దర్గా వివాదాలను పరిష్కరించామని, సీనియర్ న్యాయవాదుల సహాయంతో అనేక చట్టపరమైన,



జఠిలమైన సమస్యలను పరిష్కరించామని బహిరంగ వేలం ద్వారా రికార్డు స్థాయిలో కోటి రూపాయల దుర్గా ఆదాయాన్ని పెంచామని తెలిపారు. గత త్రైమాసికంతో పోలిస్తే వక్ఫ్‌బోర్డుకు 32శాతం ఆదాయాన్ని పెంచామని తెలిపారు. కేవలం ఈ వంద రోజుల్లోనే విశేషమైన మార్పులు తెచ్చామని ఇది కేవలం మొదటి అడుగు మాత్రమేనని ఇంకా ఎన్నో సంస్కరణలు అభివృద్ధి పనులు ముందున్నాయని తెలిపారు.

# చెక్కులను అందించిన చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు, మార్చి26, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 72 మంది బాధితులకి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం నగరంలోని వేదయపాలెంలో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించిన 72 మందికి రూ.92.25 లక్షలు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలను వివిధ ఆసుపత్రుల్లో చేయించుకున్న పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు సర్వేపల్లి నియోజకవర్గంలో 131 మందికి రూ.1.60కోట్ల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని చంద్రమోహన్‌రెడ్డి తెలియజేశాడు.



## ఘనంగా సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**మనుబోలు మార్చి 26 ప్రభాతవార్త :** మనుబోలు జాతీయ రహదారి సర్కిల్ వద్ద బుధవారం సర్వేపల్లి నియోజకవర్గ శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మనుబోలు టౌన్ అద్యక్షులు సాని వెంకటరమణయ్య,సర్వేపల్లి తెలుగుయువత అద్యక్షులు శివుడు రాజా గౌడ్ అద్యక్షతన తెలుగుదేశం పార్టీ మనుబోలు మండల అద్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి ఆద్వర్యంలో సోమిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేకు కట్ చేసి నాయకులకు,కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గంలోనే కాకుండా రాష్టంలోనే మచ్చలేని వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే అది ఒక్క సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాత్రమే అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పొన్నూరు రామకృష్ణయ్య,వెందోటి బాస్కర్‌రెడ్డి, రావుల అంకయ్యగౌడ్,చల్లగిరి ప్రసాద్,నూనె లక్ష్యయ్యయాదవ్,ఉడతా విజయ్‌కుమార్‌యాదవ్, రాయపాటి కిరణ్‌కుమార్ దామోదర్‌రెడ్డి, మండల నాయకులు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్మీపీట్స్‌లో వానపాములు



**సంగం మార్చి 26 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ వద్ద వర్మీ కంపోస్టు తయారీలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి,కార్యదర్శి ఉదయ్‌కుమార్ వర్మీపీట్స్ లలో వానపాములు వదలడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు వర్మిఫిట్స్‌లలో వానపాములు వదలడం వలన వర్మి కంపోస్టు తయారౌతుందని అన్నారు. దీని పొలాలో వేస్తే పొలాలకు మంచి సత్తువ వస్తుందని చెప్పారు.

## బిఎల్‌ఓలతో సమీక్ష సమావేశం



**కొడవలూరు,విడవలూరు, మార్చి 26, ప్రభాతవార్త:** ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల బిఎల్వోలతో బుధవారం కొడవలూరు తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని సూచించారు. ప్రతి ఓటర్ కు బి ఎల్ వో లు అవగాహన కల్పించి చైతన్య వంతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ రాంప్రసాద్, బి ఎల్ వో లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో దొంగతనానికి గురైన మంచినీటి పైపుల ట్యాప్‌లు



**దగదర్తి, మార్చి26, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని ఐతెంపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు మంచినీటి పైపులు ట్యాప్‌లు దొంగతనానికి గురయ్యాయి. వేసవి కాలంలో విద్యార్థులకు నీరు తాగాలన్నా వసతి లేకుండా చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉదయాన్నే వచ్చే సరికి పైపులు ట్యాప్‌లు లేవని చూసి వాపోయామని, రాత్రి సమయంలో ఎవరు లేని సమయం చూసి చోరీ చేసుంటారని ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. దుండిగం గ్రామంలోనూ అదే పరిస్థితి, ప్రాథమిక పాఠశాలలో ఏవస్తువులు కనపబడిన చోరీకి పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు చెప్తున్నారు. చోరీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు
కోరుతున్నారు.

## నవోదయ పరీక్షలో ప్రతిభకనపరిచిన విద్యార్థిని సహస్ర



**దగదర్తి, మార్చి26, ప్రభాతవార్త ;**మండల కేంద్రమైన దగదర్తి గ్రామంలోని ప్రతిభ స్కూల్ నుంచి నవోదయ పరీక్షలో బొంత సురేష్ కుమార్తె బొంత సహస్ర అర్హత సాధించినట్లు ప్రతిభా స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ నవోదయ పరీక్షల్లో అర్హత సాధించి సహస్ర సీటు తెచ్చుకుందని, ప్రతి సంవత్సరం స్కూల్ నుంచి ఒకరిద్దరు విద్యార్థులు సీట్లు సాధిస్తూ వస్తున్నారని, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థులు పట్టుదలగా చదవడం వల్ల విజయాన్ని సాధించగలుగుతున్నామని తెలిపారు. సీటు సాధించిన విద్యార్థి సహస్రకు అభినందనలు తెలియజేశారు.

## డిఎంఛానల్, డిఆర్ ఛానల్ నిర్మాణ పనులకు సహకరించండి



**బిట్రగుంట మార్చి 26 (ప్రభాతవార్త):** డిఎం ఛానల్, డిఆర్ ఛానల్ నిర్మాణాల పూర్తికి అడ్డంకులు కల్గించకుండా రైతుల శ్రేయస్సు దృష్ట్యా సహకరించాలని మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. మండల పార్టీ కార్యాలయం లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగోలు మండలం లోని రైతులకు సాగునీరు, తాగునీటికి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యం తో గతంలో టిడిపి ప్రభుత్వం లో నిధులు మంజూరు చేసారని, అయితే వైసిపి ప్రభుత్వం హయాంలో పనులు జరగక పోవడంతో ఎంఎల్ఏ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కాంట్రాక్టర్ కు నచ్చచెప్పి పని చేయిస్తుంటే ప్రాంతీయ విబేధాలు రెచ్చగొట్టి అడ్డుకోవడం తగదన్నారు. వీటి నిర్మాణాలకు సహకరించాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్ బాబు, కోదూరు. వెంకటేశ్వరరెడ్డి,కాంద్ర రఘురామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మేకల మందపై కుక్కల దాడి



**వింజమూరు, మార్చి26, ప్రభాతవార్త :**వింజమూరు మండలంలో జీవాల యజమానులు తమ జీవాలను గ్రామ సింహాలు నుండి కాపాడుకోవడంలో హడలెత్తిపోతున్నారు. ఇటీవల వింజమూరు మండల ఊటుకూరు పంచాయతీ పరిధిలో గత రెండు రోజులుగా వీధి కుక్కలు మేకలమందలపై దాడులు చేస్తూ వాటి ప్రాణాలను తీస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఊటుకూరు ఎస్సీ కాలనీకి చెందిన గడ్డం చెన్నయ్య తన జవాలను ఉదయం అంతా మేతకు తోలుకొని వెళ్లి సాయంత్రానికి మేకల దొడ్డిలో మేకలను ఉంచగా కుక్కలు దాడి చేయడంతో రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందగా మరో మేక తీవ్ర గాయాలపాలైంది. మరో రెండు మేకలు కనిపించకుండా అదృశ్యమ య్యాయి. దీంతో చెన్నయ్య ఆవేదనకు గురవుతున్నారు. ఈ విధంగా ఈ కుక్కల బెడద ఉన్నట్లయితే మా జీవాలను ఎలా కాపాడుకోవాలో తెలియడం లేదన్నారు. జీవనోపాధి కోసం పెంచుకుంటున్న ఈ మేకలను ఈ కుక్కలు ఆహుతి చేస్తుండగా మరో మార్గం కనిపించడం లేదని ఈ కుక్కల బెడద తీరితే తప్ప మా జీవాలు ప్రశాంతంగా ఉండవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కుక్కల బెడదను తప్పించాల్సిందిగా ఆయనతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## సీనియర్ జర్నలిస్టు, బీజేపీ నాయకులు, ఆవుల రోశయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఉదయగిరి, మార్చి26, ప్రభాతవార్త :** సీనియర్ జర్నలిస్టు, బీజేపీ సీనియర్ నాయకులు, ఆవుల రోశయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఆయన కుమారుడు ఏ.వెంకటేశ్వర్లు లివర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయన కుటుంబ సభ్యులను రోశయ్యను ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా రోశయ్య ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తగిన సహాయం అందజేస్తానని తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ పరంగా కూడా సహాయం అందేలా చూస్తానని తెలియజేశారు. రోశయ్య కుమార్తెకు ఉపాధి కావాలని కోరగా అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీహెచ్ బయన్న, నల్లిపోగు నరసింహులు, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

## చిన్న పట్టణాలకు నాణ్యతతో కూడిన కిరాణా సరుకులు

**నెల్లూరు,మార్చి 26 ప్రభాతవార్త విద్య :** అమేజాన్ ఇండియా అమేజాన్ ఫ్రెష్ ఆధ్వర్యంలో చిన్న పట్టణాలకు నాణ్యతతో కూడిన కిరాణా సరుకులు అందించనున్నామని అమేజాన్ ఫ్రెష్ ఇండియా డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ తెలిపారు. బుధవారం నగరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని పూర్తిబాస్కెట్ కిరాణా సరుకుల సేవలు ఇప్పుడు దేశవ్యాప్తంగా 170 నగరాలు,పట్టణాలలో విస్తరించాయన్నారు. అమేజాన్ ఫ్రెష్ పండ్లు, కూరగాయలు, పాలు,బ్రెడ్, ఫ్రోజెన్ ఉత్పత్తులు, సౌందర్య వస్తువులు, బేబీ కేర్ అవసరాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు , పెట్ సరఫరాలు సహా వెట్, డ్రై కిరాణా సరుకుల విస్తృత శ్రేణిని అందిస్తోందన్నారు. ఈ సేవలు విస్తృత శ్రేణి ఎంపిక, నిర్దిష్టమైన సమయాలలో ఇంటి వద్ద డెలివరీలు చేసే సౌకర్యంతో నిరంతరంగా షాపింగ్ అనుభవాన్ని అందిస్తాయని తెలిపారు. తమ సంస్థ ద్వారా యువతకు ఉపాధివకాశాలు కూడా పెరుగనునాయన్నారు. భారతదేశంలో ఆన్‌లైన్ కిరాణా షాపింగ్‌ను మార్చడం , ప్రతి కొనుగోలు తమ లక్ష ్యమన్నారు. ఈ విస్తరణ అనేది భారతదేశ వ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం ఆన్‌లైన్ కిరాణా షాపింగ్ అనుభవాన్ని పూర్తిగా మార్చడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉప సర్పంచ్ ఎన్నికకు రంగం సిద్ధం




**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవికి గురువారం ఎన్నికకు రంగం సిద్ధమైంది. గతంలో ఉప సర్పంచ్‌గా పనిచేసిన ఎస్. మణికంఠ రెండున్నర సంవత్సరం తర్వాత తన పదవికి రాజీనామా చేయడంతో ప్రస్తుతం ఈ ఎన్నిక అనివార్యమైంది. మొత్తం ఈ గ్రామ పంచాయతీకి సంబంధించి 14 వార్డులు ఉండగా.గతంలో జరిగిన ఎన్నికల్లో 8 వార్డులు వైసీపీ, 6 వార్డులు టీడీపీ కైవసం చేసుకుంది. సర్పంచ్‌గా వైసీపీ అభ్యర్థి ప్రమీలమ్మ ఎన్నికయ్యారు. ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా వైసీపీలో జమ్మిపాలెంలో గెలిచిన వార్డు సభ్యురాలు టీడీపీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో జాయిన్ అయ్యారు. దీంతో రెండు పార్టీలు సమాన బలాలు అయ్యాయి. సర్పంచ్‌తో కలుపుకుంటే వైసీపీకే మెజార్టీ ఉంది. గురువారం ఉదయం 11 గంటలకు పటిష్టమైన బందోబస్తు మధ్య ఈ ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహిస్తున్నారు. ఈ ఉప సర్పంచ్ ఎన్నికకు ఎన్నికల అధికారిగా ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే వార్డు సభ్యులందరికీ పంచాయతీ ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు రావాలని లిఖిత పూర్వక ఆదేశాలు కూడా పంపడం జరిగింది. ఒక వేళ కోరం లేకపోయినా అనివార్య పరిస్థితుల్లో వాయిదా పడ్డా శుక్రవారం ఈ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నుంచి స్పష్టమైన ఆదేశాలు కూడా వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారులు గురువారం జరగబోయే ఎన్నికలకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టారు.

## ఏపీ పశు సంవర్ధక శాఖ అధికార సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ కృష్ణమౌర్య



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ పశు సంవర్ధక శాఖ అధికారుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా కోవూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్యను నెల్లూరులో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పదవిలో ఈయన రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసేలా తనవంతుగా గట్టిగా కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నికున్న అసోసియేషన్ సభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. గతంలో డాక్టర్ కృష్ణమౌర్య జిల్లా వీఏఎస్ అసోసియేషన్‌లో రెండు సార్లు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ కృష్ణమౌర్యను సహచర వైద్యులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## మెగా వైద్య శిబిరం విజయవంతం



**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడులోని ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో కార్మికుల ఆరోగ్య భద్రతపై బుధవారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ శిబిరంలో మెడికవర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ బాలకృష్ణ, బాక్టర్ గోకుల్ సబికేత్‌లు జోనల్ వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న 170 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య మెరుగుదలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసోసియేషన్ నాయకులు ఎల్లయ్య, రమేష్, రామయ్య, రమణయ్య, రిటైర్డ్ టీచర్ జనార్ధన్‌రెడ్డి, బీజేపీ నాయకులు , మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి సుబ్బారావు, రఘురామయ్య, వంశీ , రమేష్, ఆర్‌వీ భాస్కర్, సుధాకర్, డీఏఎన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు కుటుంబాన్ని పరామిర్శించిన కాకర్ల

**సీతారామపురం మార్చి 26 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పోలంగారిపల్లి గ్రామంలో రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయుడు మల్లిబోయిన తిరుమలయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బుధవారం పరామర్శించారు.ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్ళి తిరుమలయ్య చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు తన పగాఢ సానుభూతిని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల టిడిపినాయకులు, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**లింగసముద్రం, మార్చి26, ప్రభాతవార్త :** మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో వేముల వెంకటేశ్వర్లు ఇటీవల మరణించారు. ఈ రోజు వారి స్వగృహంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రజా నాయకుడు మా సోమిరెడ్డి

**తోటపల్లిగూడూరు, మార్చి26, ప్రభాతవార్త :** అనునిత్యం ప్రజల కోసమే బ్రతికే మా ప్రజా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అని కోదూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కాయల సురేష్ అన్నారు. తోటపల్లిగూడూరు మండలంలోని కోదూరు గ్రామంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆ పార్టీ నాయకులు కాయల సురేష్ తెలుగుదేశం పార్టీ కోదూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు మధ్యలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పదవి ఉన్నా లేకపోయినా అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల బాగోగులుచూసుకునే నాయకుడని ఆయన కొనియాడారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ముందుండే నాయకుడు మా సోమిరెడ్డి అని ఆయన తెలిపారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారికి కావాల్సిన అవసరాలు తీర్చే దాంట్లో ముందుండే వ్యక్తి చంద్రమోహన్‌రెడ్డి అని గుర్తు చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఏమి కావాలో తెలుసుకొని స్వయంగా వారి కుటుంబాలకు వెళ్లి వారిని పలకరించి వారితో మాట్లాడి వారి అవసరాలు తీర్చే మహోన్నత నాయకుడు అపర భగీరధుడు మా ఆశాజ్యోతి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆయన తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో సర్వేపల్లి నియోజకవర్గంలో పేద ప్రజల సమస్యలపై అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరపై అలాగే అక్రమంగా వేసిన లేఅవుట్లపై ఇరిగేషన్ కాలువలు పూడ్చి లేఅవుట్లు వేసిన వారిపై అసెంబ్లీలో మాట్లాడి ఆ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి మా నాయకుడు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తేలిమేటి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిత్యం పాటుపడే నాయకులు మా నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మా సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండడం, మేము చేసుకున్న అదృష్టమని అలాంటి నాయకుడి కింద పని చేస్తున్నందుకు మేము చాలా గర్వపడుతున్నామని ఆయన అన్నారు. మా శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే మరో నాయకుడు గోళ్ల చెన్నకేశవులు మాట్లాడుతూ ఆయన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. ఇంకా ముందు ముందు మరెన్నో పదవులు పొంది ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ రోజు ఆయన పుట్టిన రోజు వేడుకలు కోదూరులో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క శివకుమార్, గోళ్ళ రాహుల్, నక్క చంద్ర, నక్క సీనయ్య, కోదూరు పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగంలో గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్ ఇఫ్తార్ విందు



**సంగం మార్చి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సంగంలోని గ్రామంలోని మసీద్ నందు తెలుగుదేశం పార్టీ మండలాద్యక్షులు గుళ్ళపల్లి శ్రీనివాస్‌యాదవ్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు రంజన్ ఉపవాసాలు సందర్భంగా బుధవారం సంగం గ్రామం మసీదు నందు ఉపాంసాలు ఉన్నటు వంటి ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ముస్లీం సోదరులందరు సంతోషంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ గెలుపులో ఆరు పాత్ర చలా కీలకమైనదని అన్నారు. సంగం మండలం ముస్లీం సోదరులందరికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ పెద్దలు గోరేభాయ్, ఖాదర్‌బాషా,ఎస్‌కె రియాజ్, తలుపూరుపాడు సర్పంచ్ షేక్ బాబు, జెండాదిబ్బ మైనార్టీ నాయకులు ఫయాజ్ ,సర్దార్ తదితరులున్నారు.

## జడ్‌పీలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, మర్చి 26, ప్రభాతవార్త :** జిల్లా నూతన ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవరం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ ,జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ అద్వర్యంలో జాయింట్ కలెక్టరు కె. కార్తీక్ అధ్యక్షతన నెల్లూరు జిల్లాలో పాఠశాల విద్యా, సమగ్ర శిక్ష శాఖల ఆధ్వర్యంలో 38 మండల భవిత సెంటర్లలో 3989 ప్రత్యేక అవసరాలు కలిగి వున్న విద్యార్థులకు విద్యాభోధన సౌకర్యాల కల్పన నిర్వహిస్తూ. 72 మంది సహిత విద్యా రిసోర్స్ పర్సన్ లు, 734 మంది విద్యార్థులకు నిరంతర ప్రాథమిక విద్యా మరియు ఫిజియోథెరపీ సేవలను దివ్యాంగ విద్యార్థులకు అందించడం జరిగింది. ప్రతి సెంటర్లలో దివ్యాంగ విద్యార్థులకు భోజనాలు తినిపించడం దగ్గర నుండి వారికి కావాల్సిన అవసరాలను తీర్చుతూ సేవలను అందించడంతో 8 మంది ఫిజియోథెరపిస్టులతో, ఫిజియోథెరపీ సేవలను అందిస్తూ ఇంటి ఆధారిత విద్యను భవిత సెంటర్లలో నమోదు అయిన విద్యార్థులకు వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్, సి.పి. కుర్చీలు, రోలేటర్లు, డిజిటల్ విద్య కోసం టాబ్స్, ట్రెయిలీ కిట్స్ మరియు ఇతర ఉపకరణములు అందిస్తున్నారు.అదే విధంగా, ఈ సంవత్సరము దివ్యాంగ విద్యార్థులకు డిసిఎస్ ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్టు అలవెన్స్, హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అలవెన్స్‌ల క్రింద రూ. 38.43 లక్షలను వారి వారి అకౌంట్స్ నందు జమ చేయడమైనది. బాలికా దివ్యాంగ విద్యార్థుల నిమిత్తం స్టయిఫండ్ కొరకు రూ. 26.86 లక్షలు అందించడం జరిగినది. ఈ రోజు ఈ వేదికపై 198 మంది విద్యార్థులకు 262 ఉపకరణములు పాఠశాల విద్యా సమగ్ర శిక్ష శాఖల ద్వారా బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ళు, ట్రెయిలీ కిట్లు, సి.పి. వీల్ చైర్స్, రోలేటర్లు, త్రీ వీలర్ సైకిళ్ళు, వీలు చైర్లు, మడత వీల్ చైర్లు మొదలగునవి అందిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది అని, జడ్ పీ చైర్ పర్సన్ అనం అరుణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దివాంగులు విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన భవనానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ఉదయగిరి, మార్చి26, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ. 27లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించునున్న భవనానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ ఉదయగిరి ఎంపీపీ మూలే పద్మజా మూలే వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ సీహెచ్ బయన్న, ఎంపీడీఓ అప్పాజీ, స్థానిక మండల నాయకులు, అధికారుల సారధ్యంలో పురోహితుల సమక్షంలో నడుమ కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని అధికారులు అనధికారులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో49.386 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),మార్చి26ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో బుధవారం ఉదయం 6 గంటలకు 49.386 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికా రులు తెలిపారు. జళశయం నుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1430 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

## గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు పూర్తి చేయాలి



**రాపూరు,మార్చి26ప్రభాతవార్త :** మండలంలోని అన్ని పంచాయితీలలో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలను పూర్తి చేయాలని డివిజనల్ పంచాయితీ అధికారి డాక్టర్ పి.రమణయ్య కోరారు. జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు బుదవారం రాపూరు యంపిడీఓ మారెళ్ళ భవానీ ఆధ్వర్యంలో ఆయన పంచాయితీ కార్యదర్శులతో, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సమావేశం యంపీడీఓ కార్యలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిడిపి ప్రక్రియ పూర్తి చేసేందుకు పంచాయితీ కార్యదర్శులు,డేటా ఎంట్రీ ఆపరేటర్లు కృషి చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయితీలకు కేటాయించాలంటే గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు పూర్తి చేయాల్సి వుంటుందని కేంద్ర ప్రభుత్వం నిబందనలు విధించడం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయితీలలో యుద్ద ప్రతిపాదికన జిపిడిపి ప్లాన్‌ను గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో అఫ్లోడ్ చేయాలన్నారు,ఇందుకు జిల్లా అధికారులు,మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలను గ్రామ్ స్వరాజ్ ఫోర్టల్‌లో ఆఫ్లోడ్ చేయాలని కోరారు. ఈయన వెంట యంపిడీఓ కార్యలయం పాలనాధికారి దామోదర్ రెడ్డి, కార్యలయం సీనియర్,జూనియర్ సహాయకులు పి.చంద్రశేఖర్, ఉదయిని, మండల విస్తరణాధికారి బాలకృష్ణా రెడ్డి, పలువురు పంచాయితీ కార్యదర్శులు, డేటా ఏంట్రీ ఆపరేటర్లు ఉన్నారు.

## వాడ వాడల సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వేడుకలు



**వెంకటాచలం,మార్చి26,ప్రభాతవార్త:** వెంకటాచలం మండలంలోని 25 గ్రామ పంచాయతీలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడకలు ఘనంగా నిర్వహించారు.ప్రతి గ్రామంలో ప్లెక్సీలు ఏర్పాడు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.కస్మూరు దర్గలో పంచాయతీలో ఉన్న అన్ని దేవాలయాలు సోమిరెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనాథ ఆశ్రమంలో,ప్రభుత్వ వైద్య శాలలో అన్న దాన కార్యక్రమం నిర్వహి ంచారు.తిరుమలమ్మపాళెం పత్రి మల్లికార్జున యాదవ్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు.మండలంలోని టిడిపి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయానికి వెల్లి పుష్ప గుచ్చాలతో,శాలువాలతో సన్మానం చేశారు.కొంత మంది యువత రక్త దాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విచారణ అధికారి వేధింపులు తట్టుకోలేక వివోఏ ఆత్మహత్యాయత్నం

### కోవూరు సంఘమిత్ర లో ఇది సంగతి



**కోవూరు మార్చి 26 ప్రభాతవార్త :** పొదుపు గ్రూపులకు సంబంధించిన నిధులు స్వాహా చేశారనే ఫిర్యాదితో డిఆర్డిఏ నుంచి వచ్చిన ఓ విచారణ అధికారి అత్యుత్సాహం ప్రదర్శించడం సంఘమిత్ర లో పనిచేస్తున్న వివో ఏ ను నలుగురిలో . అవమానం పరిచే రీతిలో మాట్లాడడం పట్ల ఆ వివో ఏ బుధవారం పురుగుల మందు తాగిఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన గంగవరం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది గంగవరం గ్రామంలో వివో ఏ గా ఎం వెంకట శేషమ్మ విధులు నిర్వహిస్తున్నారు మొత్తం ఈ గ్రామంలో 30 పొదుపు గ్రూపులో ఉండగా 27 పొదుపు గ్రూపులో ఆమెను వివో ఏ గా ఉండాలని చెప్పారు. అయితే డిఆర్డిఏ నుంచి విచారణ అధికారిగా వచ్చిన ఐపిడిపీఎం విచారణ పేరుతో ఆ వివో ఏ నిధులు స్వాహా చేసిందని ఆ విషయం మీకు తెలియదా అని సభ్యులను ప్రశ్నించింది. మీకు తెలియకుండానే సంఘ బంధం నుంచి నిధులు కూడా డ్రా చేసిందని ఈ సందర్భంగా ఆమె పొదుపు గ్రూపు గ్రూపుల సభ్యుల ముందే ఆ వివో ఏను ప్రశ్నించింది ఒకవైపు కోవూరు సంఘమిత్ర చెందిన అధికారులు డీపీఎం ను ఆ విధంగా మాట్లాడవద్దని చెప్పిన గతంలో ఇక్కడ పనిచేసి ఎన్నికల కారణంగా విధుల నుంచి సస్పెండ్ అయిన ఓ ఇంచార్జి ఏపిఎం మాటలు విని మాట్లాడడం గమనార్హం వాస్తవంగా విచారణ అధికారిగా వచ్చిన వారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదికను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలి తప్ప బహిరంగంగా ఆ వివో యేను తూలనాడడం పట్ల మనస్థాపం చెందిన శేషమ్మ బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడింది ఈ మేరకు కుటుంబసభ్యులు శేషమ్మను ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## రేషన్ కార్డ్ దారులు ఈ కేవైసీ తప్పనిసరి తహసిల్దార్



**కొడవలూరు, విడవలూరు, మార్చి 26, ప్రభాతవార్త:** మండలంలో రేషన్ కార్డు దారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కార్డు దారులకు వచ్చేనెల 1 తేదీ నుండి రేషన్ సరుకులు అందాలంటే ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకునే విధంగా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదే శాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. మండలంలో రేషన్ పొందే ప్రతి ఒక్క రు ఈకేవైసీ నమోదు చేయించుకుని ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం పొందాలని కోరారు.

## రేషన్ డీలర్ మృతి



**కొడవలూరు,విడవలూరు మార్చి 26 ప్రభాతవార్త:** మండలంలోని మానేగుంటపాడు గ్రామంలో 15 నెంబర్ రేషన్ షాప్ డీలర్ జి. బాబు బుధవారం ఉదయం రాజుపాలెం గ్రామంలో మృతి చెందాడు విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు బాబు మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబాన్ని ఓదార్చరు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎంపీపీ ఎన్నికలకు సర్వం సిద్ధం



**విడవలూరు, మార్చి 26, ప్రభాతవార్త:** నేడు జరగబోవు ఎంపీపీ ఎన్నికలకు కట్టుదట్టంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి తెలిపారు. గతంలో ఎంపీపీగా ఉన్న వేణుబాక భవనమ్మ మరణించడంతో ఎంపీపీ ఉపఎన్నికలు జరపడంపై పలు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. నరేష్, సూపర్నెంట్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త –వైద్యం :** మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుక ఘనంగా జరిగాయి. బుధవారం నెల్లూరు నగరంలోని వేదాయపాలెంలోని ఆయన కార్యాలయంలో ఈ పుట్టిన రోజు వేడుకలను కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సర్వేపల్లి నియోజకవర్గం నేతలు మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. కేక్‌ను కుటుంబ సభ్యులతో పాటు కార్యకర్తలకు పంచిపెట్టాడు. పలువురు మొక్కలను అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు శాలువాలు కప్పారు. భారీ గజమాలతో ఆయనను సత్కరించారు. భారీ ఎత్తున బాణసంచాలతో వేదాయపాలెం కార్యాలయ ప్రాంతం మొత్తం దద్దరిల్లిపోయింది. అభిమానులు, కార్యకర్తలు నేతలతో సోమిరెడ్డి కార్యాలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాను అన్నాడు. అలాగే తనను రాజకీయంగా ప్రోత్సహిస్తూ, ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా గతంలో మంత్రిగా అవకాశం కల్పించిన పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి రుణపడి ఉంటానన్నాడు. అలాగే నన్ను ఆశీర్వదిస్తున్న ప్రజలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టిన రోజు స్ఫూర్తితో సర్వేపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నాడు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశాడు. సోమిరెడ్డి తనయుడైన రాజగోపాల్‌రెడ్డి తన తండ్రి చంద్రమోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని రక్తదానం చేశాడు. వీఆర్‌ఏ హోమ్‌లో పేదలకు అన్నదానం చేశారు.

## 67వసారి రక్తదానం చేసిన కండ్లగుంట మధుబాబునాయుడు



**కావలి, మార్చి 26 ప్రభాతవార్త** సోమశిలప్రాజెక్టు మాజీ ఛైర్మన్, టిడిపినేత కండ్లగుంట మధుబాబునాయుడు బుధవారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో 67వసారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ మధుబాబు నాయుడు విద్యార్థి నాయకుడిగా ఉన్నపుడు రక్తదానం చేయడం ప్రారంభించారన్నారు. అప్పటినుంచి ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేస్తున్నారన్నారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో అందరికంటే ఎక్కువసార్లు రక్తదానం చేసి యువతకు ఆదర్శప్రాయుడుగా, రక్తదానానికి బ్రాండ్ అంబా సిడర్‌గా నిలిచారని అభినందించారు. మధుబాబునాయుడుకు పలువురు రెడ్‌క్రాస్ సభ్యులు, రక్తకేంద్రం సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాలే శరణ్యం

### సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



**కావలి, మార్చి26 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పెద్దఎత్తున పోరాటాలు చేయాల్సివస్తుందని సిఐటియు నేతలు, కార్మికనేతలు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ కార్యాలయంవద్ద బుధవారం ధర్నా చేపట్టారు. మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్ మాట్లాడారు. కావలి పట్టణంలో పారిశుధ్యపనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులపై శానిటేషన్ ఇన్స్‌పెక్టర్లు పలురకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఎక్కడాలేని విధంగా ఇన్స్‌పెక్టర్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇద్దరు, ముగ్గురు చేయాల్సిన పనిని ఒకరిచేత చేయిస్తూ కార్మికులపై తీవ్రవత్తిడి తెస్తున్నారన్నారు. ఇదేమని కార్మికులు ప్రశ్నిస్తే తాముచెప్పింది చేయాల్సిందేనంటూ లేకపోతే ఇంటికెళ్లిపొమ్మని బెదిరించడం దుర్మార్గమన్నారు. ఇద్దరు తీసుకెళ్లాల్సిన పుష్‌కార్ట్‌ను ఒక మహిళ కార్మికురాలుచేత చేయించడం ఏమిటన్నారు. ఈ పద్ధతికి స్వస్తిచెప్పాలన్నారు. పట్టణంలో శుభ్రంచేసి ప్రజా ఆరోగ్యాన్ని కార్మికులు కాపాడుతున్నారన్నారు. అధికారులు, ప్రభుత్వాలు ఎవరూ చేయలేని పని కార్మికులు చేస్తున్నారని చాలా గొప్పదని తెలిపారు. అధికారులు ఇబ్బందులకు గురిచేయడం మానుకోవాలన్నారు. ఇప్పటికైనా శానిటేషన్ ఇన్స్‌పెక్టర్లు వారి పద్ధతి మార్చుకోవాలని లేకుంటే పోరాటాలే శరణ్యమని హెచ్చరికలు చేశారు. ఈ ఇన్స్‌పెక్టర్లపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మున్సిపల్ కార్మికులకు సిఐటియు ఎల్లపుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, యూనియన్ నాయకులు తురక శీనయ్య, కె.బాబు, ఒంగోలు రమేష్, యన్.క్రాంతికుమార్, మహిళా నాయకులు చిన్నమ్మ, నారాయణమ్మ, జ్యోతి, నాగమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్ధారిత పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన డీఎంహెచ్ఓ



**నెల్లూరు, మార్చి26, ప్రభాతవార్త – వైద్యం :** జిల్లా క్షయ నిర్మూలన కార్యాలయంలో సీఐటీయు లేటెంట్ క్షయ వ్యాధి నిర్ధారిత పరీక్షా కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వంగల సుజాత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ఈ పరీక్ష ఆక్టివ్ క్షయ వ్యాధితో బాధపడుతున్న వారి 18 సంవత్సరాలు పైబడిన కుటుంబ సభ్యులకు, టీబీ వ్యాధిగ్రస్తులతో పని చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు కూడా ఇవ్వబడుతుందన్నారు. దీని ద్వారా క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని ఆమె తెలియజేశారు. ఈవ్యాక్సిన్లు జిల్లాలోని అన్ని సామాజిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. నెల్లూరుజ ఇల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## జయచంద్రనాయుడు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**కావలిరూరల్, మార్చి26 ప్రభాతవార్త :** రోటరీక్లబ్ మాజీ అద్యక్షుడు, సంయుక్తసేవాసంస్థ గౌరవ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త, రోహిణి ఆక్వానీడ్స్ అధినేత వేలూరు జయచంద్రనాయుడు పుట్టినరోజు సందర్భంగా బుధవారం కావలి వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. తమయొక్క సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అన్నదానం చేసిన దాత వేలూరు జయచంద్రనాయుడుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఆయన గత 5 సంవత్సరాలనుంచి సంయుక్త సేవాసంస్థ, సంయుక్త నృత్యకళానిలయంద్వారా పేదలకు, నృత్యకళాకారులకు అనేక విధాలుగా సేవలందిస్తున్నారని తెలియచేశారు. యువతకు స్వయంఉపాధి కల్పనకోసం ఉచిత కంప్యూటర్ శిక్షణనిచ్చి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. మహిళాసాధికారతకోసం కుట్టుమిషన్లుకూడా తమయొక్క సంస్థద్వారా అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. దీనిలోభాగంగానే నేడు పేదపిల్లలకు అన్నదానం చేయడం జరిగిందని తెలియచేశారు. ఈ సందర్భంగా వేలూరు జయచంద్రనాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నామన్నారు. ఇలాంటి జన్మదినవేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జనవిజ్ఞానవేదిక కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు సోమిరెడ్డిచే విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం




**పొదలకూరు, మార్చి 26, ప్రభాతవార్త :** పొదలకూరు లో నూతనంగా నిర్మించిన విద్యు త్ సబ్ డివిజన్ కార్యాలయం మరియు సెక్షన్ కార్యాలయాన్ని గురువారం ఉదయం 930 గంటలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభిస్తారని పొదల కూరు మండల టిడిపి అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, సోమిరెడ్డి అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులు ఇకెవైసి చేయించాలి



**అనంతసాగరం,మార్చి26,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని తహసిల్దార్ వై.సుభాషిణి బుధవారం తెలిపారు. తెల్లరేషన్ కార్డులు కుటుంబ సభ్యులు ఇకెవైసి చేయించకపోతే స్థానిక డీలర్, గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి చేయించుకోవాలన్నారు. ఈనెల 31వ తేదీలోపు చేయించుకోవాలని ఆమె తెలిపారు.

## అనారోగ్యంతో అటెండర్ మృతి

**అనంతసాగరం, మార్చి26, ప్రభాతవార్త :** అనంతసాగరం మండలంలోని కామిరెడ్డి ఉన్నతపాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న చిట్టెం శేషయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. చిట్టెం శేషయ్య స్వగ్రామం బెడుసుపల్లె. ఈసందర్భంగా ఎంఇఒ–2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నర్సింహులు శేషయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిట్టెం శేషయ్య మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహించారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా కామిరెడ్డిపాడు ఉన్నతపాఠశాలకు బదిలీ అయ్యారు. ఎంఇఒ1 జానకిరామ్, ప్రధానోపాధ్యాయురాలు వసుంధరాదేవి చిట్టెం శేషయ్య మృతిపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శేషయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ఉదయగిరి మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా మండల సర్వసభ్య సమావేశం

- ముఖ్య అతిధిగా హాజరైన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- సమస్యలు పరిష్కారం చేసుకుంటూ ప్రగతి వైపు పయనించండి
- అధికారులకు నాయకులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, మార్చి26, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే అజెండాగా ఉదయగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మూలే పద్మజా అధ్యక్షతన జరిగింది. బుధవారం జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మూలే వినయ్‌రెడ్డి పరిషత్ నిధుల నుండి ఏ కార్యక్రమాలు చేపట్టబోయేది సభ ముందు ఉంచారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు రోడ్లు డ్రైనేజీకి అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయించారు. అదేవిధంగా ఉదయగిరి మండలానికి సంబంధించిన కొండ కింద పల్లె గ్రామాలకు, సంబంధించిన 3.5 కిలోమీటర్ల రోడ్డు, గండిపాలెం ప్రాజెక్టు అభివృద్ధి, కుర్రపల్లి టు కృష్ణాపురం రోడ్డుకు సంబంధించిన బ్రిడ్జిల ఏర్పాటు, ఉదయగిరి పట్టణ పరిధిలోని డ్రైనేజీ సీహెచ్‌సీలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశంలో వేదిక ముందు ఉంచిన అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అన్ని శాఖల అధికారులు శాఖల పరంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని నిర్వర్తిస్తూ పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిదులను భాగస్వామ్యం చేసుకుంటూ అభివృద్ధి చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనులకు నేనెప్పుడూ ముందు ఉంటానని, నావంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. నిర్లక్ష్యం వీడి ప్రజా సంక్షేమం, అభివృద్ధి అజెండాగా పనులు చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి, ఎంపీటీసీలు సర్పంచ్‌లు పరిచయం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కాకర్ల ప్రవీణ్, జడ్పీటీసీ సభ్యులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మట్ట శాంతి, గుంటుపలిలన మాల కొండయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కలివేల జ్యోతి, మండల కన్వీనర్ సీహెచ్ బయన్న, ఎంపీడీఓ అప్పాజీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు కూటమి నేతలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ సంయుక్త కార్యదర్శిగా షేక్ అహ్మద్



**కోవూరు మార్చి 26 ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ సంయుక్త కార్యదర్శిగా కోవూరు మండలం పడుగుపాడు గ్రామం కు చెందిన షేక్ అహ్మద్ ను.కేంద్ర పార్టీ కార్యాలయం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్న కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీకి ఎల్లవేళలా విధేయుడుగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిత్రులు అభిమానులు బంధుమిత్రులు అహ్మద్ ను ప్రత్యేకంగా అభినందించారు

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**లింగసముద్రం, మార్చి26, ప్రభాతవార్త :** మండల ంలోని మొగిలిచర్ల గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై లింగసముద్రం పోలీసులు మెరు పు దాడి చేసి లక్షకు పైగా డబ్బును స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. లింగసముద్రం నూతన ఎస్సై నారాయణకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం సమయంలో ఎస్సై నారాయణ తన సిబ్బందితో కలిసి వెళ్లి మొగిలిచర్ల గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.1,03,950రూపాయలను సీజ్ చేయడమైంది.సదరు వ్యక్తులనుగురు వారం కోర్టు నందు హాజరు పరచనున్నారు.


### జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు సిటీ తరఫున బ్రాంచ్ మేనేజర్ వారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్‌కు కస్టమర్ అయిన **పందిటి శ్రీనివాసులు తండ్రి పెద వెంకటయ్య**, ఆదిత్య నగర్, చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు, నెల్లూరు సిటీ అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖా వుంచి ఋణ సౌకర్యం పొందుటకు నా క్లయింట్‌ను సంప్రదించినారు. సదరు **పందిటి శ్రీనివాసులు** క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **తాళ్ళూరు సురేష్‌బాబు తండ్రి మస్తానయ్య** అనువారి వద్ద నుండి **రిజిష్టర్డు విక్రయపత్రం తేది:27-05-2015 డాక్యుమెంటు నెం.3641/2015** ద్వారా కొనుగోలు చేసినా దని, సదరు **పందిటి శ్రీనివాసులు** క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు అనగా **రిజిష్టర్డు సెటిల్‌మెంటు పత్రం తేది:29-03-2012 డాక్యుమెంటు నెం.2587/2012** ను జెరాక్స్ తీసుకొను నిమిత్తం తే.21-03-2025 దిన తన నివాసం నుండి హరనాథపురం సెంటర్‌లో వున్న జెరాక్స్ షాపుకు పోవుచుండగా మార్గమధ్యంలో పోగొట్టుకున్నారని చెప్పుచున్నారు. సదరు **ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం. 2587/2012** ఎవ్వరికైనను దొరికిన యెడల పై తెలిపిన **పందిటి శ్రీనివాసులు** గారికి అందజేయవలసినదిగా కోరడమైనది. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంటును ఉపయోగించి ఎవ్వరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవు. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికేని ఎటువంటి ఆక్షేపణలు/అభ్యంతరములు వున్న ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేది నుండి 7 రోజుల ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. లేనిచో ఆక్షేపణలు లేవని భావించి నా క్లయింట్ బ్యాంకు వారు సదరు **పందిటి శ్రీనివాసులు** గారికి ఋణము మంజూరు చేసెదరు. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

**ఆస్తి షెడ్యూలు**

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, నెల్లూరు సబ్-రిజిస్ట్రారులో చేరిన, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో చేరిన, నెల్లూరు నగరం, కొండాయపాళెం నెం.52రు పట్టా దాఖలా, సర్వే నెం.414/2-2రు యకరం3-62లు భూమి లే-అవుట్ చేయబడిన ప్లాను దాఖలా నెం.20రు ప్లాటు 229 అంకణములలో నెల్లూరు నగరం, కొండాయపాళెం మున్సిపల్ వార్డు నెం.26/1రు, డోరు నెం.1896రు, అసెస్‌మెంటు నెం.42398రు గల ఆర్.సి.సి. మిద్దె యిల్లు, స్థలం వగైరాలకు **హద్దులు: తూర్పు:** గుర్రం హేమరాజ్ గారి స్థలం, **దక్షిణం:** చోడం కరుణమ్మ గారి స్థలం, **పడమర:** కంబడి విజయరత్నం గారి స్థలం, **ఉత్తరం:** రోడ్డు. ఈ హద్దులలోని 32 అంకణములు లేక 256 చదరపు గజములు స్థలమున్నూ, యిందులోని ఆర్.సి.సి.మిద్దె యిల్లు 10 అంకణములు లేక 720 చదరపు అడుగులున్నూ.

**చల్లా సాయికృష్ణారెడ్డి,** B.Com., L.L.M.,
అడ్వకేట్, డోరు నెం.15-6-69, 1వ అంతస్తు, మహాత్మజ్యోతిరావ్‌పూలే బొమ్మ దగ్గర, మినీబైపాస్, వెంకటరామాపురం, నెల్లూరుసిటీ-1. సెల్: 99890 49947


## జొన్నవాడ కామాక్షితాయి హుండి లెక్కింపు



**బుచ్చి మార్చి 26 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం హుండి లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులు,దేవస్థాన కార్యనిర్వహణాధికారి సమక్షంలో హుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 6-01-25 నుండి 26-3-20225 వరకు 78 రోజులు శ్రీవార్ల ప్రధాన హుండిలు ద్వారా ఆదాయం 3474137, అలాగే అన్నదానానికి హుండికి సంబందించి 226012,భక్తులు శ్రీవార్ల హుండి ద్వారా సమర్పించారు. బంగారు వస్తువులు 96 గ్రాములు, వెండి వస్తువులు 240 గ్రాములు, యూఎస్ఏ డాలర్లు4, యూఏఈ డాలర్లు 10,సౌత్ఆఫ్రికా ర్యాండ్స్,1940 యూరో కరెన్సీ 15,ఖతర్ రియల్1,సింగపూర్ డాలర్స్ 20 సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీదర్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి రామలింగేశ్వరస్వామి, పూడిపర్తి గ్రామం దేవస్థానం సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, స్థానిక ఏపిజి బ్యాంకు అధికారులు, ఆలయ సిబ్బంది, శ్రీ విద్యాసాగర్ కృష్ణ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిడైర్ట్ ఉద్యోగులు,రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంచేడులో ట్రాక్టర్ కింద పడి మహిళ మృతి



**బుచ్చి మార్చి 26 ప్రభాతవార్త :** కూలి పనుల నిమిత్తల పొలాల్లో పనికి వెళ్లి ట్రాక్టర్ కింద పడి మహిళ మృతి చెందిన సంఘటన బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు పంటపొలాల్లో జరిగింది. స్థానికుల వివరాల మేరకు నాగూరు ప్రమీలమ్మ (48) పంట పొలాల్లో వరి కోత జరుగుతున్న నిమిత్తం పనులకు వెళ్లారు. మిషన్ ద్వారా కోసిన పంటను బయటకు చేర వేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పొలం వద్ద నిలిపాడు. ఎండగా ఉండడంతో మృతి రాలితోపాటు మరో మహిళ నిలిపి ఉన్న ట్రాక్టర్ వెనుక భాగాన సేద తీరుతుండగా వరి కోత మిషన్ డ్రైవర్ ట్రాక్టర్ డ్రైవర్ని వెనుకకు రమ్మనడంతో ట్రాక్టర్ డ్రైవర్ వెనుక కూర్చున్న వారిని గమనించకుండా ట్రాక్టర్‌ని కదిలించడంతో వెనుక వున్న ప్రమీలమ్మపై ట్రాక్టర్ ఎక్కడతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. బతుకు దెరువుకోసం పనులకు వెళ్ళి ఇలా మృతి చెందడంతో మృతి రాలి కుటుంబంతో పాటు గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసి డ్రైవర్‌కి అస్వస్థత చాకచక్యంగా బస్సు నిలిపివేసిన డ్రైవర్




**సంగం మార్చి 26 ప్రభాతవార్త :** నెల్లూరు నుండి కొండాపురం వెళ్ళే ఆర్టీసి బస్సులో డ్రైవర్ అహ్మద్‌భాషాకు స్వల్పంగా అస్వస్థత ఏర్పడింది.అప్రమత్తమైన డ్రైవర్ అహ్మద్ భాషా చాకచక్యంగా సంగం హైవే వద్ద బస్సును నిలిపి వేశాడు. వెంటనే ప్రయాణికులు డ్రైవర్‌ని సంగం పిహెచ్‌సికి తరలించారు. ప్రయాణికులను సురక్షితంగా మరోక ఆర్టీసి బస్సులో పంపించారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహారించడం వల్ల ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు .డ్రైవర్‌ని కూడా వైద్యశాలకు తరలించారు.

## బ్యాంకు లింకేజికిపై అవగానా సదస్సు




**నెల్లూరు, కలెక్టరేట్, మార్చి 26, ప్రభాతవార్త :** ఎస్‌హెచ్‌జి బ్యాంక్ లింకేజీ యాక్టివిటీస్ పైన జిల్లా స్థాయిలోని బ్యాంకర్లు మరియు డిఆర్.డి.ఏ సిబ్బందితో హోటల్ యష్ పార్క్ నందు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఆర్.డి.ఏ వారు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ మూదటగా ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులింకేజికి సంబంధించి ప్రభుత్వం వారు 1277 కోట్లు టార్గెట్ గా నిర్ణయించగా బ్యాంకర్ల యుక్క సహాయసహకారాలతో 112శాతం అనగా 1412కోట్లు అచీవ్మెంట్ సాధించడం జరిగినది. అదేవిధంగా ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్‌లో కూడా బ్యాంకర్ల యుక్క సహాకారంతో 100 శాతం ప్రగతిని సాదించడమైనది. ఈ సందర్భంగా బ్యాంకర్లందరికీ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేసారు. అదేవిధంగా రానున్న ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదేవిధమైన సహాయసహకారాలు అందించాలని పేద మహిళల యెక్క ఆర్థిక సుస్థిరతకు బ్యాంకర్లు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. డి.ఆర్.డి.ఏ సిబ్బంది అందరూ సంఘ సమావేశాలని సక్రమంగా నిర్వహించాలని అన్నిరకాల రీపేమెంట్లు సకాలంలో చెల్లించే విధంగా అన్నీ స్థాయిలలో ఉద్యోగులు తమ యెక్క బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని దిశా నిర్దేశం చేసినారు.ఈ కార్యక్రమంలో యల్ డీ ఎం, కెనరా బ్యాంక్ ఆర్ ఎం, యూనియన్ బ్యాంకు ఆర్ ఎం అన్నీ బ్యాంకుల డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు, బ్యాంకు లింకేజి డీ పీ ఎం, ఏ సీలు, ఏ పీ ఎం లు పాల్గొన్నారు.

# కొలరెక్టల్ క్యాన్సర్‌ని నివారించవచ్చు

## - అపోలో హాస్పిటల్‌లో కొలరెక్టల క్యాన్సర్‌పై అవగాహన




**నెల్లూరు ,మార్చి 26 ,ప్రభాతవార్త -వైద్యం** ప్రారంభ దశలోనే గుర్తిస్తే కొలరెక్టల్ క్యాన్సర్(పెద్దప్రేగు సంబంధ క్యాన్సర్)ను త్వరితగతిన నివారించవచ్చని నెల్లూరు అపోల్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరక్టర్ మెడకల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ అన్నారు. నెల్లూరులోని అపోలో హాస్పిటల్‌లో మంగళవారం కొలరెక్టల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. కొలరెక్టల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. డాక్టర్ శ్రీరామ్ సతీష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సదస్సులో హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ హరిత, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ నితీష్ కుమార్‌రెడ్డి, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ హిమబిందు పాల్గొని డాక్టర్ శ్రీరామ్ సతీష్‌తో కలిసి కొలరెక్టల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఆధునిక జీవనశైలి కారణంగా ఇటీవల ఎక్కువగా కొలరెక్టల్ క్యాన్సర్(పెద్దప్రేగు సంబంధ క్యాన్సర్) యువతకు ఎక్కువగా సోకుతుండటం బాధాకరమన్నారు. యువత ఆధునిక పోకడలకు అలవాటు పడకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిలో ముందుకెళ్తే ఇలాంటి క్యాన్సర్లకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. పెద్దప్రేగులోని ఏదో ఒక భాగంలో పుండుగా ఈ క్యాన్సర్ ప్రారంభమవుతుందన్నారు. మలంలో రక్తం రావడం, ఎక్కువగా బరువు తగ్గిపోవడం, నిరంతరం కడుపునొప్పిగా ఉండటం, వాంతులు అవుతుండటం, కొలరెక్టల్ క్యాన్సర్‌కు లక్షణాలని గుర్తించాలని సూచించారు. అలాంటి లక్షణాలు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించుకుని, వెంటనే చికిత్సను ప్రారంభిస్తే కొలరెక్టల్ క్యాన్సర్ ను పూర్తిగా జయించవచ్చునని వైద్యులు పేర్కొన్నారు. కొలరెక్టల్ క్యాన్సర్ నివారణకు అపోలో హాస్పిటల్స్ సంస్థ భారతదేశ వ్యాప్తంగా కృషి చేస్తుందని అందులో భాగంగా దేశంలోని అన్ని అపోలో హాస్పిటళ్లలో కొలరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను, చికిత్సలను తక్కువ ఫీజులతోనే చేస్తుందని తెలియజేశారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో కూడా కొలరెక్టల్ క్యాన్సర్‌కు అధునాతన పద్దతుల్లో చికిత్స అందుబాటులో ఉందన్నారు. రోబోటిక్ విధానంతో పాటు ఎండోస్కోపిక్ సబ్ మ్యూకోసల్ డిసెక్షన్, టోటల్ నియో అడ్జువాంట్ థెరపీ పద్దతుల్లో క్యాన్సర్ చికిత్స చేస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల వాటా 15 తగ్గకుండా ఉండేవిధంగా చర్యలు

## జిల్లా రెవెన్యూ అధికారి జే ఉదయభాస్కరరావు



**నెల్లూరు, కలెక్టరేట్ మార్చి 26,ప్రభాతవార్త :** బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీల భాగస్వామ్యంపై త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీల వాటా కనీసం 15 తగ్గకూడదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల రేషనలైజేషన్ ప్రక్రియ కొనసాగుతున్నందున, మైనారిటీలు అధికంగా నివసించే ప్రాంతాల్లో అవసరమైనచోట ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. అదేవిధంగా మైనార్టీ వర్గాలు అధికంగా ఉన్నచోట నూతన అంగన్వాడి సెంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా టైలరింగ్, బ్యూటిషన్ వంటి సాంప్రదాయ కోర్సులతోపాటు జూట్ బ్యాగ్స్ తయారీ, ఎం బ్రాయిడరీ వర్క్ వంటివాటిలో శిక్షణ మైనారిటీ లకు ఇప్పించాలన్నారు.మైనారిటీలకు సాంకేతి శిక్షణ అందిస్తే జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు.అదేవిధంగా మైనారిటీ కార్మికులను ఈ శ్రమ్‌లో నమోదు చేసుకునేందుకు కార్మికశాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

**జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 28న ఇఫ్తార్ విందు :** రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 28 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీని వాసరావు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడి హైఫా, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష ఏపీవో వెంకటసుబ్బయ్య , మెప్మా పిడి రాధమ్మ, మైనార్టీ వ్యవహారాల ఎన్ జి ఓ అహ్మద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# కాకాణితో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భేటీ



**నెల్లూరు రూరల్, మార్చి 26, ప్రభాతవార్త**నెల్లూరు రాంజీనగర్‌లో వైసీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

# దోమల రహిత బుచ్చిని సాదిద్దాం : చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి మార్చి 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో దోమల బెడద పరిష్కారానికి ప్రజలు సహకారం అవసరమని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ తెలిపారు. 13 వవార్డులో ఎస్ఎస్ కళ్యాణ మండపం పరిసరాలలోని డ్రైనేజి కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు మస్కిటో కిల్లర్ లిక్విడ్ స్ప్రే చేయించారు. .దోమల నిర్మూలన కార్యక్ర మం లో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.పాలిథిన్ కవర్లు, తాడి పడేసిన వాటర్ బాటిల్స్, కొబ్బరి బొండాలు లాంటి వ్యర్ధాలు డ్రైనేజి కాలువలో వేస్తున్న కారణంగా మురుగునీటి ప్రవాహానికి అడ్డుపడ్డ దోమల వ్యాప్తి కారణం అవుతున్నాయని అన్నారు. స్దానికులు స్వచ్ఛంద సంస్దలు,రాజకీయ పార్టీల కార్యకర్తలు క్లీన్ బుచ్చి దిశగా ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిలువ ఉన్న చోట దోమల వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ పఠాన్ నస్రీన్‌ఖాన్, కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి, కత్తి శ్రీదేవి, షేక్ రహమత్‌భాషా, చీర్ల ప్రసాద్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు దస్తగిరి, టిడిపినాయకులు ఫర్వీనా, మహబూబాషా తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి కాకాణిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, మార్చి26 ప్రభాతవార్త** వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బుధవారం వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతోకలిశారు. నెల్లూరుకు వెళ్లి మాజీ మంత్రి కాకాణితోముచ్చటించారు. గురు వారం కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో వైస్ ఎంపిపి ఎలక్షన్ జరుగుతున్న నేపధ్యంలో ప్రతాప్‌రెడ్డి జిల్లా అధ్యక్షుడు కాకాణితో చర్చించారు. ఎలక్షన్‌కు సంబంధించి ఆయన మంతనాలుచేశారు. కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డివెంట వైసిపి నేతలు చెన్ను ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అయ్యవారు కృష్ణారెడ్డి, వెలినేని మహేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో గరుస్దాన్ విద్యార్దుల విజయం



**నెల్లూరు, మార్చి26 ప్రభాతవార్త-విద్య** సోమవారం విడుదలైన జవహర్ నవోదయ ఆరవ తరగతి, 9వ తరగతి ప్రవేశ ఫలి తాల్లో నగరంలోని స్దానిక గురుస్దాన్ కోచింగ్ సెంటర్ విద్యార్దులు విజయం సాధించి సత్తాచాటారు. నంది మండల సాయి నేతన్,తపలనేని మోహిత్,భూపతి వెంకట సాయి వరునాద్రి, పేటవేద నిర్విఘ్న లు ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటారు. ఈ సందర్భంగా కరసా ్పండెంట్ మహమ్మద్ ఖాన్, ప్రిన్సిపాల్ బీబీజాన్‌లు మాట్లాడుతు తమ విద్యార్దులు ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించటం సతోషంగా ఉందని, రానున్న రోజుల్లో వీరు బాగా చదివి మరింత ఉన్నత స్దాయికి చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్దులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు, అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్



**సైదాపురం, మార్చి 26, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే కూటమి ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు ఆయనకు అర్జీలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఎప్పటి కప్పుడు ప్రజల సమస్యలను పరిష్కారం చేసేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సైదాపురం మండలంలో వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుండి 181 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. సమస్యలు త్వరగా పరిష్కారం చెందుతాయని తెలిపారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పొదుపు మహిళలకు ఆసరా బ్యాంకు లింకేజీ కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.39.22కోట్ల చెక్కులను పొదుపు మహిళలకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు, ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, తహశీల్దార్ ఈగ రమా దేవి, టీడీపీ సీనియర్ నాయకురాలు, తుమ్మలతలుపూరు మాజీ సర్పంచ్ పెమ్మసాని సుగుణమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, పెమ్మసాని దిలీప్‌చౌదరి,అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, పార్టీఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వర్లురెడ్డి, వరద బండి వెంకటేశ్వర్లురెడ్డి, వరిగొండ్ల సురేంద్ర, జడ్పీటీసీ పోలయ్య, రాజశేఖర్‌రాజు, కేపీ రాజు, రమణయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు,పాములూరు శ్రీనివాసులునాయుడు, వసంతలక్ష్మీ, కృష్ణమ నాయుడు, దశయ్య, చాంద్‌భాషా, మం డల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**సైదాపురం, మార్చి26, ప్రభాతవార్త** సైదాపురంలోని పంచాయతీ కార్యా లయం దగ్గర మండల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ బుధవారం ప్రారంభించారు.ప్రజలకు, నాయకులకు, జర్నలిస్టులకు మజ్జిగ అందించారు. వేసవి కాలం సంద ర్భంగా రెవెన్యూ శాఖ చలివేంద్రంను ఏర్పాటు చేయడంపై హర్షంవ్యక్తంచేశారు.తహశీల్దార్ ఈగ రమాదేవి, ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, టీడీపీ నాయకులు కొందురు సుబ్ర హ్మణ్యంరాజు, పెమ్మసాని దిలీప్ చౌదరి, తలుపూరు మాజీ సర్పంచ్ పెమ్మసానిసుగుణమ్మ, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, వరిగొండ సురేంద్ర, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి అభివృద్ధి ప్రధాత సోమిరెడ్డి

## పిడితాపోలూరు టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు



**ముత్తుకూరు,మార్చి26, ప్రభాతవార్త** సర్వేపల్లి అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅని పిడితాపోలూరు టిడిపి నాయకులు దండు శ్రీనివాసులుఅన్నారు. సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,పుష్పగుచ్ఛంఅందజేసి శాలువాతో సన్మా నించారు. వెంటస్థానిక టిడిపినాయకులు ఉన్నారు.

# సోమిరెడ్డిని కలిసిన కృష్ణాపట్నం టిడిపి నాయకులు



**ముత్తుకూరు, మార్చి 26, ప్రభాతవార్త** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కృష్ణాపట్నం టిడిపి నాయకులు రాగాల శివ కృష్ణ, మామిడాలశ్రీనివాసులు,పసు పులేటి గోవిందయ్యతో పాటు రాగాల శివకృష్ణ యూత్ సభ్యులు ఆయనకు శాలువతో సత్కరించారు. రాగాల శివకృష్ణ, మామిడాలశ్రీనివాసులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఎన్నో శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఆయన సర్వేపల్లి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నియోజకవర్గ ప్రజలు వచ్చి ఆయనను అభినందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ముత్తుకూరు తహశీల్దార్‌గా స్వప్న



**ముత్తుకూరు, మార్చి 26, ప్రభాతవార్త** ముత్తూరు మండలానికి తహశీల్దార్‌గా నూతనంగా స్వప్న బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. టిడిపి నాయకులు మునిరెడ్డి, ఈదురు రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జున యాదవ్, అక్కయ్యగారి ఏడుకొండలు తదితరులు తహశీల్దార్‌ను కలిసి పలు విషయాలపై చర్చించారు.

# రెవెన్యూ అసోసియేషన్ డైరీ బహుకరణ



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 26, ప్రభాతవార్త** నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో బుధవారం జిల్లా రెవెన్యూ అ సోసియేషన్ ప్రెసిడెంట్ మురళి చేతుల మీదుగా నెల్లూరు ఆర్టీవో నాగసంతోష్ అనూషకి నూతన సంవ త్సర రెవిన్యూ అసోసియేషన్ డైరీ బహుకరించారు ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు ఆర్డీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**- ఆర్డీవో అనూష కలిసిన ముత్తుకూరు తహసిల్దార్** ప్రభుత్వ బదిలీల్లో భాగంగా నూతన ముత్తుకూరు మండల తాసిల్దారుగా స్వప్న నియామకమైన సందర్భంగా నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

# ఏసీ బస్ షెల్టర్లను అందుబాటులోకి రావాలని కమిషనర్ ఆదేశం



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 26 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని జి.ఎన్.టి ప్రధాన రోడ్డులో నిర్మించిన 6 ఏసి బస్ షెల్టర్లలో అన్ని సదుపా యాలను కల్పించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూర్య తేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్, విఆర్సీ సెంటర్ జంక్షన్, శబరీ శ్రీరామ క్షేత్రం, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, కరెంటు ఆఫీస్ జంక్షన్, అయ్యప్ప గుడి సెంటర్ ప్రాంతాలలోని ఏసీ బస్సు షెల్టర్లను కమి షనర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉం చుకొని ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని బస్టాండ్లలో ఏసీ సదుపాయాన్ని కల్పించాలని, సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ సౌకర్యాన్ని అందించాలని సూచించారు. బస్ షెల్టర్లకు అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేసి, బోర్డులు పెయింటింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. బస్సు షెల్టర్లకు సమీపం లో దుకాణాలు, వీధి వ్యాపారస్తులు, ఇతర ఆక్రమణలకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులు బస్సు షెల్టర్ల వద్ద ఆగేలాగా రవాణా శాఖ అధికారులకు తెలియజేయాలని కమిషనర్ సూచించారు. బస్సు షెల్టర్లలో రోడ్డు రవాణా సౌకర్యం కోసం ఎదురుచూసే ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం రామమ్మోహన్ రావు, ఏ.ఈ వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, వార్డు అమెనిటీస్ కార్యదర్శులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సే ప్రధాన ధ్యేయం



**కోవూరు, మార్చి 25 ప్రభాతవార్త :** ఏపీఎస్ఆర్టీసీలో పనిచేసే కార్మిక ఉద్యోగుల శ్రేయస్సే ప్రధానమని, ఈ మేరకు వారి ఆరోగ్య పరిస్థితి దృష్టిలో పెట్టుకుని మెడికవర్ ఆస్పత్రి ద్వారా వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పడుగుపాడు పంచాయతీలో ఉన్న ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో బుధవారం మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి వైద్య శిబిరాలను జోనల్ పరిధిలోని అన్ని డిపోల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నెల్లూరు ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో నారాయణ ఆస్పత్రి సహకారంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. జోనల్ పరిధిలో ఉన్న ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల భద్రతను శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వారికి రానున్న రోజుల్లో మరింత మెరుగైన వైద్యసేవలను అందించేలా ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొంది స్తామన్నారు. త్వరలో జరగనున్న ఆర్టీసీ జోనల్ రాష్ట్రస్థాయి సమావేశాల్లో కూడా ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల భద్రత శ్రేయస్సుపై ప్రత్యేకంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి ఎల్లయ్య మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులపై ఉన్న ప్రత్యేక అభిమానంతో వారం రోజులు తిరగక మునుపే ఇటువంటి మెగా వైద్య శిబిరం నిర్వహించిన జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.వైద్య శిబిరం నిర్వహించేందుకు ప్రోత్సహించిన ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డిని ఈ సందర్భంగా శాలువా, పూలమాలతో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వర్క్స్ మేనేజర్ ఇబ్రహీం , బీజేపీ నాయకులు , మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి సుబ్బారావు, రఘురామయ్య, వంశీ , రమేష్, ఆర్‌వీ భాస్కర్, సుధాకర్, డీఏఎన్ రెడ్డి, మెడికవర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ గోకుల్ సబికేత్, డాక్టర్ పెంచల్‌రెడ్డి, ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు.

# రసవత్తరంగా ఉప సర్పంచ్ ఎన్నికలు

## - ఇరు పార్టీల్లో గెలుపు ధీమా




**కోవూరు, మార్చి 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పం చాయతీ ఉప సర్పంచ్ పదవికి ఎట్టకేలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ పచ్చ జెండా ఊపింది. ఈ మేరకు గురువారం ఎన్నిక నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. మొత్తం ఈ పంచాయతీకి సంబంధించి 14 వార్డులు ఉండగా.. ప్రస్తుతం 7 వార్డులు వైసీపీ మద్దతు దారులు, మరో 7 వార్డులు టీడీపీ మద్దతు దారులు సమానంగా ఉన్నారు. ఎటూ సర్పంచ్ వైసీపీ అభ్యర్థే ఉంది. ఈ నేపథ్యంలో తమ గెలుపు ఖాయమని వైసీపీ గట్టి ధీమాలో ఉండగా.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ఇద్దరు వార్డు సభ్యులు తమకు తప్పకుండా మద్దతు ఇస్తారనే ధీమాతో టీడీపీ పార్టీ గట్టి నమ్మకంతో ఉంది. ఎవరికి వారు తమ పార్టీ గెలుస్తుందనే ధీమాలో ఉన్నారు. గ్రామ పెద్ద వైసీపీ సీనియర్ నాయకులు నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత గండవరపు వసంత్‌కుమార్‌రెడ్డి ఈ ఉప సర్పంచ్ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. తమ పార్టీ మద్దతుతో ఉప సర్పంచ్ అభ్యర్థిగా నందకుమార్‌ను ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం వార్డు సభ్యులతో కూఆ ప్రత్యేకంగా చర్చించి ఏయే ఏర్పాట్లు చేయాలని గట్టిగా సూచనలు అందజేశారు. తమ గెలుపు ఖాయమని ధీమాలో వైసీపీ ఉండగా.. మరో వైపు తెలుగుదేశం పార్టీ మాత్రం తమ గెలుపు ఖాయమని ధీమాలో ఉన్నారు. ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌కుమార్‌రెడ్డిలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని తప్పనిసరిగా తమ అభ్యర్థిగా ఎంపిక చేసిన గెలుపుకోసం ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందించారు. తమ గెలుపు ఖాయమని ధీమాలో సోదరులు ఉన్నారు. కోవూరు మండలానికి సంబంధించిన టీడీపీ నాయకులు కూడా అంతర్గతంగా సమావేశం ఏర్పాటు చేసి గురువారం జరగబోయే ఎన్నికకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందించుకున్నారు. ఇరు పార్టీలు ఈ ఎన్నికల్లో తామే గెలుస్తామని ధీమాలో ఉండగా. వార్డు సభ్యులు మాత్రం ఏ పార్టీకి మొగ్గు చూపుతారనేది గురువారం 12 గంటలకు తేటతెల్లం కానున్నది.

**పటిష్ట బందోబస్తు ఏర్పాటు** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికకు సంబంధించి గురువారం నిర్వహించే దీనిని సంబంధించి కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 50 మంది పోలీసుల ఎర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శక్తి యాప్ మహిళల భద్రతకు ఉపయోగకరం



**కోవూరు, మార్చి26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళలు, చిన్నారుల భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా నూతనంగా శక్తియాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని,దీనిని మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు సీఐవి.సుధాకర్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు ఎక్కడైనా ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోకి ఎస్ఓఎస్ ఆప్షన్‌పై నొక్కితే 10 సెకన్ల వీడియో, ఆడియో ఆటోమేటిక్గా రికార్డు అయి సంఘటనా స్థలం లొకేషన్‌తో సహా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు చేరుతుందన్నారు. బాధితురాలు ఏ పరిస్థితుల్లో ఉన్నారో పోలీసులకు అర్థం అవుతుం దని, నిమిషాల వ్యవధిలో వారు ఘటనా స్థలానికి వచ్చి ఆపదలో ఉన్న మ హిళను రక్షిస్తారన్నారు. ముఖ్యంగా మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఆటోల్లో గానీ, క్యాబ్ లలో గానీ ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సమయాల్లో ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈయాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు కూడా చేయవచ్చన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని మహిళలు తమ ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్‌చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# ఉత్తమ విద్యను అందిచటమే లక్ష్యంగా జివికే ఇంటర్నేషనల్ సీబిఎస్ఈ పాఠశాల ఏర్పాటు



**నెల్లూరు,మార్చి26 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు నగరం తో పాటూ జిల్లాలోని విద్యార్థిణిలకు ఉత్తమ విద్యను అందించటమే లక్ష్యంగా తమ కమిటీ ఆధ్వర్యంలో జివికె ఇంటర్నేషనల్ సీబిఎస్ఈ పాఠశాల ను ప్రారంభించనున్నామని శ్రీ కస్తూరిదేవి విద్యాలయ కరస్పాండెంట్, కార్యదర్శి దొడ్ల శేషారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్దానిక కెవిఆర్ సెంటర్‌లోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బరంగా ఆయన మాట్లాడుతు అందరికి అందుబాటు ఫీజుల్లో అంతరాజతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు జివికె సంస్ద రూ.25కోట్ల రూపాలయను అందిం చిందని, ఆ నగదుతో విద్యాలయ భవనాన్ని కస్తూరిదేవి విద్యాలయ ప్రాంగణంలో నిర్మించటం జరిగిందన్నారు. 2025-26 ఏడాదికి ఎల్‌కేజీ టూ 7వ తరగతి వరకు అడ్మిషన్స్ ప్రక్రియను సైతం ప్రారంబించామన్నారు. తమ కమిటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం బిల్డింగ్ వసతుల దృష్ట్యా ఈ ఏడాది 7వ తరగతి వరకు మాత్రమే అడ్మిషన్లు తీసుకుంటున్నామని, రానున్న రోజుల్లో ఇంటర్ వరకు పూర్తిస్దాయిలో అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. తమ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని పేద విద్యార్దులకు కూడా నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. తమ పాఠశాలలో విద్యార్దులకు విద్యతో పాటూ క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు, ఆత్మరక్షణ ప్రక్రియలు, వంటి వాటిలో కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న ఈ విద్యాలయంపై కొందరు పని గట్టుకుని అసత్య ప్రచారలు చేస్తున్నారన్నారు. అటువంటి ఆరోపనల్లో వాస్తవం లేదన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్దులు అన్నీ రంగాల్లో రాణిస్దారని, క్రీడా స్ఫూర్తిని కలిగిఉంటారన్నారు. జిల్లాలోని బాలికల కోసం ఈ పాఠశాలను ఏర్పాటుశామని, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ప్రస్తుతం 1500కు పైగా విద్యార్దులు చదువుకునేందుకు అన్నీ ఏర్పాట్లుచేశామన్నారు. కమిటి ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి, సభ్యులు ఆధిశేషారెడ్డి, రామశేఖర్‌రెడ్డి, విద్యాసంస్ద డైరక్టర్ ఉషారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కార్యాలయాన్ని సందర్శించిన హౌసింగ్ ఈఈ



**సంగం మార్చి 26 ప్రభాతవార్త** మండలం హౌసింగ్ కార్యాలయాన్ని హౌసింగ్ ఈఈ మోహన్‌రావు సందర్శించారు. మాట్లాడుతు ఎస్సి,ఎస్‌టి బిసి లబ్దిదారులు 75 వేలు,50వేలు రాయితీని సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. జూన్ 12న సిఎం చంద్రబాబు నాయుడు చేతులు మీదుగానూతన గృహాలు ప్రారం బించనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రయంలో ఆయన వెంట హౌసింగ్ ఏఇ గౌస్ మొహిద్దీన్ ఉన్నారు.